


# మన దునియా


RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335

సంపుటి : 3 | సంచిక : 223 | ఫిబ్రవరి 26 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




# వీవిప్లవ పోరాటానికి ముగింపు



## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి: కుమ్మెర జాతర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

### చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

### సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్

### నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్

తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## విజయ్, రష్మిక జంటకు.. ప్రధాని మోదీ శుభాకాంక్షలు

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 25**

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహం మరో రోజులో (గురువారం) ఉదయ్‌పూర్ లో జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే నూతన వధూవరులు,



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం

ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ

ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ

రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం




## ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం, మోదీ గొప్ప స్నేహితుడన్న నెతన్యాహు

ఉగ్రవాదానికి పూర్తి వ్యతిరేకమన్న ప్రధాని మోదీ

భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికత కలిగిన దేశాలని వెల్లడి

ఉగ్రవాదం విషయంలో ఎవరైనా ద్వంద్వ వైఖరి విడనాడాలని సూచన

ఇజ్రాయెల్ పార్లమెంటులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఉగ్రవాదంపై పోరులో



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## విజయ్, రష్మిక జంటకు.. ప్రధాని మోదీ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

సమీప బంధువులు ఇప్పటికే కల్యాణ వేదికకు చేరుకోగా సినీ, రాజకీయ సెలబ్రిటీలు ఒక్కొక్కరే అక్కడకు చేరుకుంటున్నారు. హల్దీ, సంగీత్ వంటి వరుస సెలబ్రేషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే.. విజయ్, రష్మిక వివాహం సందర్భంగా ప్రధాని మోదీ ఈ జంటకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ లేఖలో.. శ్రీమతి మాధవి గారు, గోవర్ధన్ రావు దేవరకొండ గారు మీరు పంపిన వివాహ ఆహ్వానం అందిందని అంటూ, దేవరకొండ, మందన్న కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఇన్నాళ్లు తెరపై అలరించారని, ఇకపై విజయ్, రష్మిక జీవితాల్లో ఒక కొత్త అధ్యాయం ఆరంభం అవుతున్నదని, వారు కలకాలం కలసి ఉండాలని, పరస్పర ప్రేమ, ఆలోచనతో బాధ్యతలను పంచుకుని, ఒకరినొకరు అర్థం చేసుకుని, బలాలను తెలుసుకుని, భాగస్వాములుగా జీవన ప్రయాణం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా వధూవరులకు, కుటుంబ సభ్యులకు నా ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు అంటూ వ్రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది..

## భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..

మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 25

భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది. రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'రైల్ పార్సిల్ యాప్' పేరుతో లాజిస్టిక్ సర్వీస్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. దక్షిణ మధ్య రైల్వే - హైదరాబాద్ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో రైల్ పార్సిల్ యాప్‌ని డెవలప్ చేసింది. సికింద్రాబాద్ రైల్వేలో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ రైల్ పార్సిల్ యాప్‌ని లాంచ్ చేశారు.

**మొదటగా 7 నగరాల్లో..**

ఇంటి వద్దనే పార్సిల్ బుకింగ్, డెలివరీ సర్వీసులను అందించే లక్ష్యంతో 'రైల్ పార్సిల్ యాప్'ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతీయ రైల్వేలో తొలిసారిగా ఈ పైలట్ ప్రాజెక్టును హైదరాబాద్ డివిజన్‌లో అమలు చేయడానికి దక్షిణ మధ్య రైల్వే సిద్ధమైంది. మొదటగా 7 నగరాల్లో 'రైల్ పార్సిల్ యాప్' సేవలను ప్రారంభించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, బెంగళూరు, చెన్నైలలో ఈ సర్వీసులని అందుబాటులోకి తెచ్చింది. దక్షిణ మధ్య రైల్వే.. ఇతర మూడు లాజిస్టిక్ పార్టనర్స్‌తో కలిసి డోర్ టు, మిడిల్, మెయిన్ డెలివరీ సర్వీసులకి శ్రీకారం చుట్టింది.

**మీ ఇంటి వద్ద నుంచే ఈ యాప్ సేవలు..**


ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడారు. ప్రజలు నేరుగా మీ ఇంటి వద్ద నుంచే 'రైల్ పార్సిల్ యాప్' సేవలని వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ యాప్‌తో అతి సులువుగా, వేగంగా పార్సిల్స్ సేవలని అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీంతో పాటు దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్‌పై అధ్యయనం చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- బెంగళూరుతో అవగాహన ఒప్పందం చేసుకుందని వివరించారు.

**వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ..**

రైల్ పార్సిల్ యాప్.. ఫస్ట్ మైల్ (పికప్), మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా), లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా అనుసంధానించేలా ఈ యాప్ సేవలు ఉంటాయని తెలిపారు. ఇది పార్సిల్ సేవలను సులభతరం చేస్తుందని తెలిపారు. వినియోగదారులు ఇంటి నుంచి పార్సిల్ సరుకులను బుకింగ్ చేయడానికి, ట్రాక్ చేయడానికి వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ఉపయోగపడుతుందని వెల్లడించారు. పరిశ్రమ, వినియోగదారులు, వ్యాపారాలు, లాజిస్టిక్స్ భాగస్వాములను ఒకే డిజిటల్ పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడానికి ఈ యాప్‌ని రూపొందించామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ పేర్కొన్నారు..

## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి: కుమ్మెర జాతర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)



ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు. రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలవవద్దని అన్నారు.నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

# వీవిప్లవ పోరాటానికి ముగింపు

మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 25

తెలంగాణలో రూపుదిద్దుకున్న మావోయిస్టు విప్లవ పోరాటం ఇక్కడే ముగుస్తోందని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యలను గమనించి మావోయిస్టులు లొంగిపోతున్నారని తెలిపారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అప్రకటిత కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ సహా నలుగురు అగ్రనేతలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ సమక్షంలో దేవ్‌జీతోపాటు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అలియాస్ గంగన్న లొంగిపోయారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నలుగురు అగ్రనేతలు లొంగిపోవడం ద్వారా మావోయిస్టు పార్టీ అత్యున్నత సంస్థాగత నిర్మాణం పతనమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు లొంగిపోతున్న మావోయిస్టుల పునరావాసానికి కట్టుబడి ఉంటామని, వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డువేసి కాపాడుతామని ప్రకటించారు. గతేడాది నుంచి నేటి వరకు నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 16 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, 26 మంది జిల్లా కమిటీల సభ్యులు, 85 మంది ఏరియా కమిటీ సభ్యులతోపాటు 460 మంది మావోయిస్టు పార్టీ కార్యకర్తలు కలిపి మొత్తం 591 మంది లొంగిపోయారని వెల్లడించారు. లొంగుబాటే కాకుండా తెలంగాణ ఎస్ఐబీ తీసుకున్న చర్యల వల్ల వీరు ఆయుధాలు కూడా అప్పగించారని, మొత్తం 142 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మావోయిస్టు పార్టీ సంస్థాగత నిర్మాణం కుప్పకూలే దిశగా సాగుతుందన్న విషయాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు.

కేంద్ర కమిటీలో మరో ముగ్గురే..

మావోయిస్టులకు మద్దతిచ్చే వర్గాలు క్షీణించడం, క్యాడర్ల కదలికలపై పరిమితులు పెరగడం, నిరంతర కూంబింగ్ చర్యలు, సిద్ధాంతపరమైన అసంతృప్తి నేపథ్యంలో.. మిగిలిన వారిలోనూ తీవ్రమైన అంతర్మథనం జరుగుతోందని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. ఇంకా కేంద్ర కమిటీలో ముగ్గురు సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు, మిసిర్ బెస్రా, నరహరి ఉన్నారని, వీరిలో లక్ష్మణరావు అడవుల్లో లేరని, ఆయన వృద్ధాప్య సమస్యలతో ఎక్కడో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం ఉందని తెలిపారు. లక్ష్మణరావు, ఆయన భార్య జోడేబాయి కూడా ముందుకొచ్చి లొంగిపోతే వారికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందినవారు ఇంకా 11 మంది వివిధ క్యాడర్లలో పలు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని, వారంతా కూడా త్వరగా వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. అగ్రనేతల లొంగుబాటు విషయంలో చొరవ చూపి మానవతా దృక్పథంతో చర్యలు తీసుకున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) ఐజీ సుమతి, ఆమె సిబ్బందిని డీజీపీ అభినందించారు. ఇదిలా ఉండగా.. త్వరలో మావోయిస్టు పార్టీలోని వివిధ క్యాడర్లకు చెందిన 50 మందికి పైగా ఆయుధాలతో లొంగిపోనున్నట్లు సమాచారం.

44 ఏళ్లు అడవిలోనే.. చంద్రబాబుపై దాడి కేసులో కీలకం..!!

మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్ ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ అప్రకటిత కార్యదర్శిగా కొనసాగుతూ.. సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇన్‌చార్జ్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్న కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి లొంగుబాటు మావోయిస్టు ఉద్యమానికి పెద్ద షాక్‌గా ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి. 44 ఏళ్లు మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో కొనసాగిన తిరుపతి.. మిలిటరీ వ్యూహకర్త మాత్రమే కాకుండా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. అలిపిరిలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో దేవ్‌జీ కీలకపాత్ర పోషించారు. దంతేవాడలో 2010లో జరిగిన 74 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల హత్యలోనూ దేవ్‌జీ పాత్ర ఉందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఇక మావోయిస్టు పార్టీలో 46 ఏళ్ల నుంచి వివిధ స్థాయిల్లో పనిచేసిన కరీంనగర్ జిల్లా వాసి మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడే కాకుండా.. పార్టీ తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. పీపుల్స్ వార్ ద్వారా పార్టీలోకి వచ్చిన తర్వాత చర్చల సమయంలోనూ రాజిరెడ్డి కీలక పాత్ర వహించారు. ఒకటి రెండుసార్లు అరెస్టయినప్పటికీ బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత మళ్లీ అడవుల్లోకి వెళ్లి ఉద్యమంలో కొనసాగారు. పీపుల్స్‌వార్‌లో 2001లో ఏర్పాటు చేసిన సౌత్‌వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌చార్జ్ గా ఆయన పనిచేశారు. 2004లో పీపుల్స్‌వార్, ఎంసీసీఐ విలీనమై సీపీఐ మావోయిస్టు పార్టీగా ఏర్పడ్డాక పొలిట్ బ్యూరో సభ్యుడయ్యారు.

రూ.90 లక్షల రివార్డు..

లొంగిపోయిన నలుగురు మావోయిస్టు నేతలపై ఉన్న రివార్డు మొత్తాన్ని డీజీపీ శివధర్‌రెడ్డి వారికి అందజేశారు. తిరుపతి, రాజిరెడ్డికి ఒక్కొక్కరిపై రూ.25 లక్షల చొప్పున ఉన్న రివార్డును, చొక్కారావు, నర్సింహారెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున ఉన్న రివార్డును కలిపి మొత్తం రూ.90 లక్షలను వారికి అందజేశారు. వీరికి పునరావాస పథకం ద్వారా అందే ఇతరత్రా అన్ని ప్రయోజనాలనూ త్వరలో అందిస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం

అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం, మోదీ గొప్ప స్నేహితుడన్న నెతన్యాహు

(మొదటి పేజీ తరువాయి)

అండగా ఉంటామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు హామీ ఇచ్చారు. మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి తాము పూర్తి వ్యతిరేకమని, భారత్ దశాబ్దాలుగా ఈ సమస్యతో ఇబ్బందిపడుతోందని అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన తొలి ప్రధానిని తానేనని, దీనిని గొప్ప గౌరవంగా భావిస్తున్నానని మోదీ అన్నారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికత కలిగిన దేశాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని సహించే పరిస్థితి లేదని అన్నారు. హమాస్ దాడి చేసి పౌరులను చంపడం దారుణమని అన్నారు. ఇజ్రాయెల్‌కు అనేక అంశాల్లో భారత్ అండగా నిలుస్తోందని మోదీ తెలిపారు. హమాస్ దాడుల తర్వాత మీ బాధలను భారత్ పంచుకుందని అన్నారు. ఉనికి కోసం యూదులు చాలా కష్టపడ్డారని పేర్కొన్నారు. ఉగ్రవాదం విషయంలో ఏ దేశమైనా ద్వంద్వ వైఖరిని విడనాడాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధమని, తాము శాంతిని కోరుకునే వాళ్లమని అన్నారు. ఇజ్రాయెల్ అందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని తాము మరిచిపోలేమని అన్నారు. యూదులు ఉనికి కోసం అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. రక్షణ, భద్రత విషయంలో రెండు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయని తెలిపారు. ఇజ్రాయెల్ సాయంతో భారత్ వ్యవసాయ రంగంలో సరికొత్త మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీకి స్వాగతం పలికిన అనంతరం ఆ దేశ ప్రధాని నెతన్యాహు మాట్లాడారు. మోదీ ఇజ్రాయెల్ పర్యటన ఎంతో సంతోషకరమని, ప్రపంచ దేశాల్లో మోదీ గొప్ప నాయకుడని ప్రశంసించారు. తనకు మోదీ స్నేహితుడికంటే ఎక్కువ అన్నారు. మోదీ నేతృత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. అనేక సమయాల్లో ఇజ్రాయెల్‌కు భారత్ అండగా నిలబడిందని గుర్తు చేసుకున్నారు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



## అకాల వర్షానికి కుప్పకూలిన రైతన్న ఆశలు



**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:ఫిబ్రవరి 25**

మహబూబాబాద్ జిల్లాలో ప్రకృతి కన్నెర్ర చేసింది. బుధవారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులు కొత్తగూడ మండలంలోని రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బ తీశాయి. ముఖ్యంగా కొత్తపల్లి గ్రామ పరిధిలో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా నెలమట్టం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భారీ ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. చేతికొచ్చే దశలో ఉన్న మొక్కజొన్న పంట గాలుల ధాటికి నేలవాలింది. ఎంతో పెట్టుబడి పెట్టి, కంటికి రెప్పలా కాపాడుకున్న పంట కళ్ళముందే నాశనం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట నష్టం: సుమారు వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైంది. ఎకరాకు వేల రూపాయల పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు అంతా బూడిదలో పోసిన పన్నీరైందని రైతులు వాపోతున్నారు.అకాల వర్షంతో సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం అందించాలని కొత్తపల్లి గ్రామ రైతులుబరోత్ తిరుపతి కోరుతున్నారు.

# కోమలి సూసైడ్ పోలీసుల అదుపులో ప్రియుడు

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 25**

హైదరాబాద్: సోషల్ మీడియాలో తనదైన శైలిలో వీడియోలు చేస్తూ ఎంతోమంది అభిమానం సంపాదించుకున్న యువ యూట్యూబర్ కోమలి(21) ఆత్మహత్యకు పాల్పడింది. మణికొండలోని చిత్రపురి కాలనీలో తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కోమలి ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఆమె ప్రియుడు అఖిల్ రెడ్డితో విభేదాలు రావడంతో ఏడాది క్రితం ఇద్దరు బ్రేకప్ చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలోనే మనస్తాపానికి గురైన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసులో భాగంగా.. కోమలి ప్రియుడు అఖిల్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఆత్మహత్యకు ముందు కోమలి.. ఓ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ లెటర్‌లో 'నేను జీవితంలో ముందుకు సాగడానికి భయపడుతున్నా.. అతను నా వాడు కాదనీ తెలుసు. అతను నాతో ఉండటానికి కూడా ప్రయత్నించడం లేదు. కానీ నా హృదయం అతని కోసం ఇంకా ఎదురుచూస్తూనే ఉంది.. ఇంకా ఆశిస్తూనే ఉంది. ఏదో ఒకరోజు అతను నన్నే ఎంచుకుంటాడని నా మనసు చెబుతోంది. అందుకే ముందుకు



సాగడం అసాధ్యంగా అనిపిస్తోంది. ఎందుకంటే నేను చివరికి వెనక్కి తిరిగి నడిచివెళ్లిన క్షణంలో.. అతను తిరిగొచ్చి నన్ను వెతికితే...' అని రాసుకొచ్చింది. కోమలి సూసైడ్ నోట్ ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేస్తోంది..

# గంజాయి పట్టివేత ముగ్గురు రిమాండ్





**ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎ. బాలరాజు**

**మన దునియా,షాద్ నగర్: ఫిబ్రవరి 25**

షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఫరూక్ నగర్ మండలం చింతగూడ గ్రామ పరిధిలోని శ్రీబాలాజీ పౌల్ట్రీ ఫామ్‌లో టికెదార్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఆత్మ మహతో తన స్వరాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బూర్గుల, కాశిరెడ్డిగూడ, చింతగూడ, బాలానగర్, షాద్ నగర్ పరిసర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్టు సమాచారం అందింది.పక్కా సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగారెడ్డి డివిజన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం 24 ఫిబ్రవరి సాయంత్రం దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆత్మ మహతోను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 1.7 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుంది. ఈ అక్రమ వ్యాపారంలో సహకరిస్తున్న బీహార్‌కు చెందిన సుశీల్ కుమార్, ప్రేమ్ రామ్‌లను కూడా అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ముగ్గురిని షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించగా, కోర్టు ఆదేశాల మేరకు 25 ఫిబ్రవరి న రిమాండ్‌కు తరలించారు.ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎ. బాలరాజు, ఎస్సై కె. వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## ఏడుపు ఆపలేదని... పసిబిడ్డను పొయ్యిలోకి విసిరేసిన కసాయి తల్లి!

**హైదరాబాద్ బౌరంపేటలో అమానుష ఘటన**

**ఏడుస్తున్నాడని రెండు నెలల పసికందును పొయ్యిలో వేసిన తల్లి**

**తండ్రి ఫిర్యాదుతో నిందితురాలైన తల్లిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలింపు**

**మన దునియా హైదరాబాద్ బౌరంపేట:ఫిబ్రవరి 25**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యప్రదేశ్‌కు చెందిన రాజేంద్ర ఆదివాసి (21), మమత అహిర్వార్ (20) దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి బౌరంపేటలోని ఓ నిర్మాణంలో ఉన్న



అపార్ట్‌మెంట్‌లో కార్మికులుగా పనిచేస్తూ, అక్కడే ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక షెడ్డులో నివసిస్తున్నారు. వీరికి రెండు నెలల కుమారుడు ఉన్నాడు. సోమవారం రాత్రి బాబు నిరంతరం ఏడుస్తుండటంతో తల్లి మమత తీవ్ర ఆగ్రహానికి గురైంది. ఏడుపు ఆపడానికి బాబు నోట్లో గుడ్డలు కుక్కి, కాళ్లు కట్టేసి, ఆపై మండుతున్న కట్టెల పొయ్యిలో పడేసి అత్యంత కిరాతకంగా హత్య చేసింది. పని ముగించుకుని వచ్చిన తండ్రి రాజేంద్ర.. బాబు కనిపించకపోవడంతో భార్యను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పింది. దీంతో అనుమానం వచ్చి చుట్టుపక్కల వెతకగా, పొయ్యిలో కాలిపోయిన స్థితిలో బాబు మృతదేహం కనిపించింది. భర్త ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితురాలైన తల్లి మమతను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పసికందు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:కొత్తగూడ:ఫిబ్రవరి 25**

మహబూబాబాద్ జిల్లా:::: కొత్తగూడ మండల కేంద్రంలో నేడు నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి రోజున ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కల్పించిన పకడ్బందీ ఏర్పాట్ల మధ్య విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం పరీక్షలు రాసే విద్యార్థులు 382 గాను 372 పరీక్షలు రాయగా 06 గురు గైరాజర్ అయినట్లు ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న తెలియజేశారు.ఉదయం నుండే కొత్తగూడ మండలంలోని నిర్దేశిత పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో సందడి నెలకొంది. 'నిమిషం నిబంధన' అమలులో ఉండటంతో విద్యార్థులు గడువు లోపే కేంద్రాలకు చేరుకున్నారు.పకడ్బందీ భద్రత: పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.అధికారుల పర్యవేక్షణ: పరీక్షా సరళిని ఉన్నతాధికారులు నిశితంగా పర్యవేక్షించారు. ఇన్విజిలేషన్ సిబ్బంది ఎక్కడా



ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ (కాపీయింగ్) కేసులు నమోదు కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు పూర్తయ్యాయని సెంటర్ ఇన్-ఛార్జీలు వెల్లడించారు.

## మల్లన్న జాతరలో నా శవయాత్ర

తల్లి గర్భమే క్షేమం పుడమిపై కాటేసింది
కులం 9నెలలు ఏ అంటుముట్టు లేదు
నేలపై పడగానే అన్నీ ఆంక్షలే..నీకు ఎన్ని మొక్కులు మొక్కితే.. నా తల్లి కడుపులో నలుసునయ్యానో.. రెండు నెలలకే మొక్కు చెల్లించుకున్నావో.. నర దిష్టి తగలకుండా కాటుక పెట్టుకున్న కుల దిష్టిని దాటలేకపోయా.. నీ సన్నిధిలో దోపిడీని ప్రశ్నించడం నేరమైంది. కుల అహంకారంతో నన్ను చిదిమేసింది కాళ్లతో కసితీరా తొక్కుతుంటే కనికరం కలగలేదా.. పసిగుడ్డును దూరంగా విసిరేస్తుంటే.. జోల పట్టలనిపించలేదా..నా తల్లి కుల గోడల్నీ దాటినందుకు.. ప్రేమకు దూరమైంది, బిడ్డకూ దూరమైంది ఇప్పుడు ఒంటరై రోదిస్తోంది.. ఊపిరిగా నేను మలినమైన చోట మృతదేహామై పడివున్నా..నీ జాతర ఎంత పవిత్రమైనదో 'మల్లన్న' నా ప్రశ్న



ఎంత బలమైనదో 'మల్లన్న' దండకారణ్యంలో తల్లి ఒడిలో పాలు తాగే చిన్నారి కాంతికి బులెట్ దింపింది రాజ్యం జన జీవన స్రవంతిలో నన్ను చితికి పంపింది కులం అన్నింటికీ మూలం ' ప్రశ్నించడం '....!

# ఎన్ ఎం ఎం ఎస్ ఫలితాల్లో కిష్టాపూర్ విద్యార్థి ప్రభంజనం: ఎస్టీ కోటాలో జిల్లా టాపర్‌గా రిశివర్ధన్

**మన దునియా (ప్రతినిధి శరత్ )ఫిబ్రవరి: 25**

నేడు విడుదలైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) ఫలితాల్లో మంచిర్యాల జిల్లా,కిష్టాపూర్ పాఠశాలకు చెందిన తేజావత్ రిశివర్ధన్ అసాధారణ ప్రతిభ కనబరిచారు.జిల్లా వ్యాప్తంగా ఎస్టీ కోటాలో రిశివర్ధన్ జిల్లా టాపర్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించారు.

**కుటుంబంలో సంబరాలు!!**

రిశివర్ధన్,కామన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ తేజావత్ భరత్ నాయక్ కుమారుడు.గ్రామీణ ప్రాంతంలో ఉంటూ,ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూనే జిల్లా స్థాయి ప్రతిభను చాటడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తండ్రి ప్రజాప్రతినిధిగా సేవలు అందిస్తుంటే,కుమారుడు చదువులో రాణించి గ్రామానికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావడం విశేషం.ప్రశంసల జల్లు రిశివర్ధన్ సాధించిన ఈ విజయానికి గాను కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం మరియు కామన్ పల్లి గ్రామస్తులు ఆయనను ఘనంగా అభినందించారు.




కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అద్భుతాలు సాధించగలరని రిశివర్ధన్ నిరూపించారని వారు కొనియాడారు."రిశివర్ధన్ విజయం ఎంతోమంది గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిదాయకం.భవిష్యత్తులో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము." గ్రామస్తుల ఆకాంక్ష

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## గాలివాన బీభత్సం కుప్పకూలిన విద్యుత్ స్తంభాలు

**మన దునియా మహబూబాబాద్ జిల్లా:కొత్తగూడ:ఫిబ్రవరి 25**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షం, గాలి దుమారం బీభత్సం సృష్టించింది. మండలంలోని ఓటాయి గ్రామంలో ఈదురు గాలుల ధాటికి జనజీవనం ఒక్కసారిగా చిందరవందర అయింది. వివరాలుఇలా ఉన్నాయి... గాలివాన తీవ్రతకు ఓటాయి గ్రామంలో విద్యుత్ స్తంభాలు కూలిన సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినప్పటికీ, భారీ శబ్దంతో స్తంభాలు పడిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. కూలిన స్తంభాల వల్ల ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం సర్పంచ్ గట్టి రాములు ఈ విషయాన్ని వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

## ఏ సి బి వలలో చిక్కిన టిజిఎస్పిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్

**మన దునియా,హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్:ఫిబ్రవరి 25**



హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ సెక్షన్‌లోని టిజిఎస్పిడిసిఎల్ ఆపరేషన్స్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ మామిడిశెట్టి శ్రీనివాసరావు ఒక ఫిర్యాదుదారునికి చెందిన సీజ్ చేయబడిన విద్యుత్ మీటర్‌పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా ఉండేందుకు అధికారిక మేలు చేస్తానని చెప్పి రూ.16,000/- లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## హైదరాబాద్‌లో నడిరోడ్డుపై కత్తులతో వెంటాడి దారుణ హత్య

**వివాహేతర సంబంధం అనుమానంతో భరత్ నగర్ బ్రిడ్జి వద్ద వ్యక్తి హతం**


**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 25**

హైదరాబాద్ నగరంలో మరోసారి దారుణ ఘటన చోటుచేసుకుంది. నగరంలోని భరత్ నగర్ బ్రిడ్జి సమీపంలో తెల్లవారుజామున నడిరోడ్డుపై ఒక వ్యక్తిని కత్తులతో వెంటాడి దుండగులు హత్య చేశారు.మృతుడు శంకర్ (48)గా గుర్తించారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఉదయం వేళ రోడ్డుపై నడుస్తుండగా కొందరు వ్యక్తులు అతన్ని వెంటాడి, కత్తులతో దాడి చేశారు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే కుప్పకూలిన శంకర్ ఘటనాస్థలంలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో తెల్లవారుజామున నడిరోడ్డుపై జరిగిన ఈ హత్య స్థానికుల్లో భయాందోళనలు కలిగిస్తోంది.

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. మీడియా అకాడమీ చైర్మన్ పదవీకాలం పొడిగింపు

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 25**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మీడియా అకాడమీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కె. శ్రీనివాస్ రెడ్డి పదవీకాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ ఇవాళ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024, ఫిబ్రవరి 26న రెండేళ్ల కాలానికి గాను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కె. శ్రీనివాస్ రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే.కాగా, జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న విశేష కృషిని ప్రభుత్వం గుర్తించి ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, ఆయన మరో రెండేళ్ల పాటు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగనున్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మరియు ఇతర సంక్షేమ పథకాల అమలులో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించనున్నారు.



## ఎమ్మెల్యే ఇంటి కన్నం వేసిన దొంగల అరెస్ట్

**మన దునియా,పొన్నూరు:ఫిబ్రవరి 25**

పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తల్లి ఇంట్లో చోరీ చేసిన దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ, చింతలపూడి గ్రామంలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తల్లి ప్రమీలాదేవి నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈనెల 16వ తారీకు తాళం వేసి ఉన్న ప్రమీల దేవి ఇంటిలోకి దొంగలు ప్రవేశించి బీరువాను పగలకొట్టి 10 కేజీల వెండి, లక్ష రూపాయల నగదు, 42 సవర్ల బంగారాన్ని అపహరించారని చెప్పారు. ప్రమీలాదేవి ఇల్లు ముందుగానే రెక్కీ నిర్వహించి సత్తెనపల్లి రాకేష్ (25), కొక్కిలిగడ్డ ఆశీర్వాదం (31) ఇద్దరు వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. వీరిపై గతంలో 34 కేసులు ఉన్నాయని వివరించారు. చోరీ కాబడిన వస్తువుల విలువ సుమారు 69 లక్షల 25000/- ఉంటుందని వెల్లడించారు.వేలిముద్రలు, సిసి ఫుటేజ్ ఆధారంగా కేసును చేదించినట్లు ఎస్పీ చెప్పారు. ఈ కేసులో మొత్తం 8 మంది నిందితులను గుర్తించామని.. వీరిలో ఐదుగురు నిందితుల్ని అరెస్టు చేశామని.. తెలిపారు. చీరాలలో దొంగిలించిన కారులో నిందితులు వచ్చి ఈ దొంగతనానికి పాల్పడ్డారన్నారు. నిందితుల వద్ద నుండి 42 సవర్ల బంగారాన్ని, వెండి ఆభరణాలను, లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చెప్పారు. నిందితులు



ఉపయోగించిన డ్యూక్ ద్విచక్ర వాహనాన్ని, దొంగతనానికి ఉపయోగించిన టాటా ఇండికా కారుని సీజ్ చేసినట్లు ఆయన వివరించారు.

## తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలకు విశేష ఆదరణ

**బస్టాప్ లలో డిజిటల్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుతో ఉచిత బస్సు సేవలకు కొత్త ఊపు**

**రోజుకు 60 వేల మంది భక్తులు ఉచిత బస్సుల్లో ప్రయాణం**

**ఇంధన వినియోగం తగ్గడంతో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు**

**మన దునియా,తిరుమల:ఫిబ్రవరి 25**

తిరుమలలో భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్వహిస్తున్న శ్రీవారి ధర్మ రథాలు (ఉచిత బస్సు సేవలు) డిజిటల్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుతో మరింత ప్రజాదరణ పొందుతున్నాయి. బస్సులు వచ్చే సమయాన్ని భక్తులు ముందుగానే తెలుసుకునేలా డిజిటల్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల వేచిచూసే సమయం తగ్గి, ఉచిత రవాణా సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు.ప్రస్తుతం తిరుమలలో మొత్తం 12 ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు ఈ సేవలో ఉన్నాయి. రోజుకు సగటున 300 ట్రిప్పులు నిర్వహిస్తూ, ఒక్కో ట్రిప్పు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తోంది. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యక్ష బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలుస్తోంది.

రోజుకు 60 వేల మంది భక్తులు సురక్షితంగా ప్రయాణం

బస్సుల ప్రత్యక్ష స్థానం, వచ్చే సమయాన్ని డిజిటల్ డిస్ప్లే ద్వారా భక్తులకు తెలియజేయడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రోజుకు సుమారు 60 వేల మంది భక్తులు ఈ ఉచిత బస్సు సేవలను వినియోగిస్తూ సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారు.

తగ్గిన ప్రైవేట్ ట్యాక్సీల ప్రయాణం – పెరిగిన ప్రజా రవాణా వినియోగం

గతంలో ఉచిత బస్సు వచ్చే సమయం ముందుగా తెలియకపోవడంతో భక్తులు ప్రైవేట్ ట్యాక్సీల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపేవారు. దీంతో ట్యాక్సీ డ్రైవర్లు భక్తుల నుండి అధిక ధరలను వసూలు చేసేవారు. ఈ సమస్యను గుర్తించిన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రత్యేక చొరవ తీసుకుని తిరుమలలోని 20 బస్టాప్ లలో బస్సుల ప్రత్యక్ష సమయం తెలిసేలా డిజిటల్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఇందుకుగాను హైదరాబాద్ కు చెందిన బి.ఎస్.టెక్నోట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజిటల్ బోర్డులను విరాళంగా అందివ్వగా, ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తోంది. ఈ విధానం అమలు



చేసినప్పటి నుండి బస్టాప్ వద్దకు వచ్చిన భక్తులకు బస్సు వచ్చే సమయం ప్రత్యక్షంగా తెలియడం, 10 నిమిషాల లోపే బస్సులు రావడంతో భక్తులు ఉచిత బస్సు సేవలను విరివిగా వినియోగించుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంధన వినియోగం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణ తోడ్పాటు ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం ద్వారా ఇంధన వినియోగం తగ్గడంతో పాటు కాలుష్య నియంత్రణకు కూడా ఈ సౌకర్యం దోహదపడుతోంది. అదేవిధంగా తిరుమలలో వాహన రద్దీని తగ్గించి కాలుష్య నియంత్రణ దిశగా పటిష్టమైన ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడానికి, భక్తులకు సౌకర్యవంతమైన, పర్యావరణ హితమైన రవాణా అందించాలనే లక్ష్యంతో టీటీడీ ఈ విధానాన్ని మరింత విస్తృతంగా అమలు చేసే దిశగా చర్యలు చేపడుతోంది.

భక్తుల కోసం రాత్రుల్లో అదనంగా 20 ట్రిప్పులు

ప్రస్తుతం రాత్రి 9 నుండి ఉదయం 5 ఐదు గంటల వరకు ఈ ఎలక్ట్రిక్ బస్సులు 60 ట్రిప్పులు తిరుగుతుండగా భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో 20 ట్రిప్పులను పెంచనున్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అదనంగా మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

## గోవాలో ఘోర ప్రమాదం.. పర్యాటకుడిని బలితీసుకున్న అద్దె థార్ కారు!

**గోవా విహారయాత్రలో భోపాల్ కుటుంబానికి తీవ్ర విషాదం**

**అద్దె థార్ ఢీకొని కారులోని 65 ఏళ్ల పర్యాటకుడి మృతి**

**నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై ఢిల్లీ యువకుడిపై పోలీసుల కేసు నమోదు**

**ప్రమాద సమయంలో మహిళ డ్రైవింగ్ చేసిందన్న ప్రత్యక్ష సాక్షులు**

**అసలు డ్రైవర్ ఎవరనే దానిపై కొనసాగుతున్న దర్యాప్తు**

**మన దునియా,గోవా:ఫిబ్రవరి 25**

గోవాలో విహారయాత్ర ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. సోమవారం రాత్రి ఉత్తర గోవాలోని అస్సాగావ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు చెందిన 65 ఏళ్ల పర్యాటకుడు ప్రాణాలు కోల్పోయారు. అతివేగంతో వచ్చిన ఓ అద్దె థార్ కారు, వారు ప్రయాణిస్తున్న హ్యుందాయ్ ఐ20ని బలంగా ఢీకొట్టింది.భగత్ రామ్ శర్మ (65) తన కుటుంబంతో కలిసి గోవా పర్యటనకు వచ్చారు. సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో వారు ఐ20 కారులో ప్రయాణిస్తుండగా అస్సాగావ్‌లోని 'హ్యాపీ బార్ జంక్షన్' వద్ద ఎదురుగా వచ్చిన థార్ కారు వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు భగత్ రామ్ శర్మ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న మరో మహిళ గాయపడగా, ఒక చిన్నారి సురక్షితంగా బయటపడ్డాడు.ఈ ఘటనపై అంజునా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడిపి మరణానికి కారణమయ్యారన్న ఆరోపణలపై ఢిల్లీకి చెందిన 19 ఏళ్ల యువకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన థార్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.అయితే, ప్రమాదం జరిగిన సమయంలో థార్‌ను ఒక మహిళ నడుపుతోందని, ఆమె అతివేగంగా వచ్చి కారును ఢీకొట్టిందని ఓ ప్రత్యక్ష సాక్షి ఆరోపించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆమె పక్క సీటులోకి మారగా, కారులోని యువకుడు డ్రైవర్ సీటులోకి వచ్చాడని ఆయన పోలీసులకు వివరించారు. ఈ నేపథ్యంలో అసలు ప్రమాద సమయంలో వాహనం నడిపింది ఎవరనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. పర్యాటకులు తీసుకునే అద్దె వాహనాల వల్ల తరచూ జరుగుతున్న ప్రమాదాలపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.



# ఉచిత బస్సు ప్రయాణంలో కీలక మార్పు, తాజా మార్గదర్శకాలు..!!

**మన దునియా,ఆంధ్రప్రదేశ్: ఫిబ్రవరి 25**

ఏపీఎస్ఆర్టిసి కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఈ పథకం నిర్వహణ పైన ప్రత్యేకంగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ.. అవసరమైన మార్పులు సూచిస్తోంది. తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఈ పథకం వినియోగించుకున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదే సమయంలో ఉచిత బస్సు పథకం విస్తరణలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. ఇది మహిళా ప్రయాణీకులకు వెసులుబాటు గా మారనుంది. ఏపీఎస్ఆర్టిసి కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఈ పథకం నిర్వహణ పైన ప్రత్యేకంగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ.. అవసరమైన మార్పులు సూచిస్తోంది. తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఈ పథకం వినియోగించుకున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇదే సమయంలో ఉచిత బస్సు పథకం విస్తరణలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. ఇది మహిళా ప్రయాణీకులకు వెసులుబాటు గా మారనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తోంది. ఈ పథకం పైన నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోంది. పథకం నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు సూచిస్తోంది. పథకం అమల్లో భాగంగా బస్సుల నిర్వహణ.. సులభంగా మహిళా ప్రయాణీకులకు సమాచారం అందే విధంగా మార్పులు తీసుకొస్తోంది. ఇందు కోసం క్రమేణా పథకం విస్తరిస్తోంది. ప్రస్తుతం అయిదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నారు. తొలుత ఘాట్ రోడ్లలో కొనసాగే సర్వీసుల్లో అనుమతించలేదు. ఆ తరువాత ప్రభుత్వం ఆదేశాలతో తిరుమలతో సహా ఇతర ఘాట్ రోడ్ సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నారు. ఇక.. తాజాగా ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పీఎం-ఈబస్ సేవ పథకం కింద కేంద్రం రాష్ట్రంలోని 11 నగరాల్లో ఏపీఎస్ ఆర్టీసీకి 750 విద్యుత్ బస్సులను కేటాయించింది. ఇందులో భాగంగా రవాణా శాఖ




రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల కేటాయింపు.. స్త్రీ శక్తి పథకం అమలు


అధికారులు విజయవాడకు 100 బస్సులు కేటాయించారు. త్వరలోనే ఈ బస్సులు రోడ్డు పైకి రానున్నాయి. వీటిల్లోనూ స్త్రీశక్తి పథకం అమలుకు ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ బస్సుల నిర్వహణ కోసం మొత్తం 250 మంది డ్రైవర్లను నిర్వహణ సంస్థ సమకూరుస్తుండగా 250 మంది కండక్టర్లను సైతం ఆర్టీసీ సర్దుబాటు చేస్తుంది. ఒక్కో బస్సులోనూ 40 సీట్లు ఉడేలా డిజైన్ చేసారు. వీటిల్లోనూ ఇక నుంచి ఉచిత బస్సు ప్రయాణం సైతం వర్తించనుంది. మొత్తంగా 100 ఎలక్ట్రిక్ బస్సులను 11 మార్గాల్లో నడపనున్నారు. విద్యుత్ బస్సుల కోసం ఏపీలో 11 డిపోలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకుగానూ సివిల్, విద్యుత్ పనులకు కేంద్రం నిధులు సమకూర్చనుంది. ఇప్పటికే విజయవాడ, నెల్లూరు, గుంటూరు, విశాఖకు 100 బస్సుల చొప్పున కేటాయించారు. అదే విధంగా కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి, కడప, మంగళం (తిరుపతి), అనంతపురం, కర్నూలుకు 50 బస్సులు చొప్పున కేటాయించారు. దీంతో.. ఈ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం అయిన వెంటనే.. వాటిల్లోనూ ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నారు. ఇది మహిళలకు మరింత ప్రయోజనకరంగా మారనుంది.

# పైకి చూస్తే ఎంత అమాయకుడో అనుకుంటారు.. అసలు మ్యాటర్ తెలిస్తే వాయమ్మో..

**మన దునియా,నర్సీపట్నం ధర్మసాగరం:ఫిబ్రవరి 25**

అమాయకంగా కనిపిస్తాడు.. బ్యాంకు ఏటీఎం సెంటర్ల వద్ద కాపుకాస్తాడు.. వృద్ధులు, నిరక్షరాస్యుల కోసం ఎదురు చూస్తాడు.. అదను కోసం వేచి చూసి జనాలను మస్కా కొడతాడు.. సాయం చేస్తున్నట్టు నటించి ఖాతాలు కొల్లగొట్టేస్తాడు.. ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఇరవై చోట్ల ఏటీఎం సెంటర్ల వద్ద మస్కా కొట్టి మాయ చేసి డబ్బులు లాగేసాడు ఈ కేటుగాడు.. అమాయకంగా కనిపిస్తాడు.. బ్యాంకు ఏటీఎం సెంటర్ల వద్ద కాపుకాస్తాడు.. వృద్ధులు, నిరక్షరాస్యుల కోసం ఎదురు చూస్తాడు.. అదను కోసం వేచి చూసి జనాలను మస్కా కొడతాడు.. సాయం చేస్తున్నట్టు నటించి ఖాతాలు కొల్లగొట్టేస్తాడు.. ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఇరవై చోట్ల ఏటీఎం సెంటర్ల వద్ద మస్కా కొట్టి మాయ చేసి డబ్బులు లాగేసాడు ఈ కేటుగాడు.. అలాంటి మాయలోడు ఎట్టకేలకు అనకాపల్లి జిల్లా పోలీసుల చేతికి చిక్కి కటకటాల వెనక్కు వెళ్ళాడు. వాడు మామూలోడు కాదు.. ఇంటర్ స్టేట్ క్రిమినల్ అంటూ అనకాపల్లి పోలీసులు ప్రకటించారు.వివరాల్లోకి వెళితే.. నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామానికి చెందిన నూకరాజు ఈ నెల 17న నగదు డ్రా చేయానికి యూనియన్ బ్యాంక్ ఏటీఎం సెంటర్‌కు వెళ్లాడు. అతనికి ఏటీఎంతో డబ్బులు డ్రా చేయడం తెలియక ఇబ్బందిపడ్డాడు. దీంతో అక్కడున్న గుర్తు తెలియని వ్యక్తిని సహాయం అడిగాడు. అయితే అప్పటికే అవకాశం కోసం ఎదురుచూస్తున్న.. ఆ వ్యక్తి నూకరాజు నుంచి ఏటీఎం కార్డు తీసుకొని పిన్ నంబరు అడిగాడు. మూడుసార్లు ఏటీఎం మెషీన్‌లో కార్డు పెట్టి డబ్బులు రావడం లేదని చెప్పి.. ఏటీఎం కార్డు తిరిగి ఇచ్చేసాడు. ఆ సమయంలో కార్డును తారుమారు చేసి వెళ్లిపోయాడు. ఆ తర్వాత నూకరాజు ఏటీఎం కార్డుతో 15వేలు నగదు తీసినట్టు సెల్‌ఫోన్‌కి మెసేజ్ వచ్చింది. ఆందోళన





చెందిన నూకరాజు బ్యాంక్‌కి వెళ్లి అడిగాడు. అతని ఖాతా నుంచి 15 వేలు విత్ డ్రా చేసినట్టు బ్యాంక్ అధికారులు చెప్పారు. దీంతో మోసపోయానని తెలుసుకుని.. పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు నూకరాజు.

**విశాఖలో మకాం వేసి.. నర్సీపట్నంలో టార్గెట్ చేసి..**

నర్సీపట్నం టౌన్ సీఐ గఫూర్ ప్రత్యే బృందాన్ని ఏర్పాటు చేసి సీసీ ఫుటేజీల ఆధారంగా విచారణ ప్రారంభించారు. పోలీసుల ఇన్వెస్టిగేషన్‌లో.. ఇదే తరహా ఘటనలు రాష్ట్రంలో చాలా చోట్ల జరిగినట్లు గుర్తించారు. నిందితుడు ప్రకాశం జిల్లా వీరన్నపాలెం గ్రామానికి చెందిన ముప్వ వీరయ్య చౌదరిగా నిర్ధారించుకున్నారు. విచారణ వేగవంతం చేసి వీరయ్య చౌదరిని ట్రాక్ చేయడం ప్రారంభించారు. అయితే.. నిందితుడు ప్రస్తుతం విశాఖ జిల్లా మద్రిపాలెంలో ఉంటున్నట్టు గుర్తించారు. అనంతరం వీరయ్యను అదుపులోకి తీసుకుని విచారించారు.

**చిట్టా విప్పితే 20వరకు**

వీరయ్య చౌదరి కేవలం నర్సీపట్నం మాత్రమే కాదు రెండు తెలుగు రాష్ట్రాల్లో వేరువేరు చోట్ల ఇటువంటి నేరాలకు పాల్పడ్డాడు. అతనిపై మిర్యాలగూడ టూ టౌన్‌లో 2, పాలకొండ, ఆముదాలవలస, లాలాపేట, జనగాం, కాజీపేటలో ఒక్కో కేసు ఉన్నట్టు గుర్తించారు పోలీసులు. 2017 నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో వేరువేరు చోట్ల 20 కేసులు నమోదయ్యాయని చెప్పారు డీఎస్పీ శ్రీనివాసరావు. వీరయ్య చౌదరిని అరెస్టు చేసి కటకటాల వెనక్కు నెట్టారు. నిందితుడి నుంచి 10 వేల నగదు, 9 ఏటీఎం కార్డులు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.ఏటీఎం సెంటర్‌కు వెళ్లినప్పుడు గుర్తు తెలియని వ్యక్తులకు ఏటీఎం కార్డు ఇచ్చి పిన్ నంబర్లు చెబితే అంతే సంగతులు అని అంటున్నారు పోలీసులు. మూడో కంటికి తెలియకుండా పిన్ నెంబర్ ఎంటర్ చేసి ఏటీఎం సెంటర్లో నుంచి నగదు విత్ డ్రా చేయాలని సూచిస్తున్నారు. ఎటువంటి అనుమానం ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచనలు జారీ చేశారు.

# యూరప్‌లో తెలంగాణ బియ్యానికి భారీ క్రేజ్.. ఎగుమతుల్లో కొత్త రికార్డు..!!

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 25**



తెలంగాణ నేల రుచి ఇప్పుడు ఖండాంతరాలు దాటింది. ఒకప్పుడు కేవలం స్థానిక అవసరాలకే పరిమితమైన మన ఊరి బియ్యం, నేడు యూరప్ దేశాల్లోని డైనింగ్ టేబుళ్లపై సందడి చేస్తోంది.నాణ్యతలో రాజీ పడకుండా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పండించిన తెలంగాణ బియ్యానికి విదేశీ మార్కెట్లో విపరీతమైన గిరాకీ పెరిగింది. రికార్డు స్థాయి ఎగుమతులతో తెలంగాణ రైతన్న ప్రపంచానికే అన్నం పెట్టే దిశగా అడుగులు వేస్తున్నాడు. ఈ క్రేజ్ వెనుక ఉన్న అసలు కారణాలేంటో ఇప్పుడు చూద్దాం.తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఐటీ హబ్‌గా పేరుగాంచిన ఈ రాష్ట్రం ఇప్పుడు 'రైస్ హబ్'గా మారుతోంది. ముఖ్యంగా ఐరోపా దేశాల్లో తెలంగాణ నుంచి వెళ్లే సన్న బియ్యం బాస్మతి రకాలకు నీరాజనాలు పలుకుతున్నారు.నాణ్యతే అసలైన బలం: యూరప్ దేశాలకు ఆహార ఉత్పత్తులను ఎగుమతి చేయడం అంటే ఆషామాషీ విషయం కాదు. అక్కడ కఠినమైన 'ఫుడ్ సేఫ్టీ' నిబంధనలు ఉంటాయి. తెలంగాణ రైతులు ప్రకృతి వ్యవసాయం మరియు పురుగుమందుల అవశేషాలు లేని (రావర్‌అఎఅనవ-టతీవవ) బియ్యాన్ని పండించడంపై దృష్టి సారించడంతో ఈ విజయం సాధ్యమైంది. ముఖ్యంగా 'తెలంగాణ సోనా' వంటి రకాలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటంతో ఆరోగ్య స్పృహ ఉన్న విదేశీయులను ఆకట్టుకుంటున్నాయి.రికార్డు స్థాయి ఎగుమతులు: గత కొన్నేళ్లుగా తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ ప్రోత్సాహం, ఆధునిక రైస్ మిల్లింగ్ టెక్నాలజీ తోడవడంతో గల్ఫ్ దేశాలతో పాటు ఇప్పుడు యూరప్ మార్కెట్లను మన బియ్యం ఆక్రమిస్తోంది. ఇక ఈ ఏడాది ఎగుమతులు గత రికార్డులను తిరగరాస్తాయని వాణిజ్య నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది కేవలం ప్రభుత్వానికి వచ్చే ఆదాయమే కాదు, క్షేత్రస్థాయిలో రైతుకు దక్కే గౌరవం మరియు లాభం.తెలంగాణ బియ్యం ఒక బ్రాండ్‌గా మారుతోంది. యూరప్ సూపర్ మార్కెట్లలో ప్రత్యేకంగా మన రాష్ట్రం నుంచి వచ్చే బియ్యం కోసం స్టాళ్లు వెలుస్తున్నాయి. ఇక మన మట్టిలో పండిన గింజ ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకుందనేది ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయం. ఇదే ఊపు కొనసాగితే, రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రపంచ ధాన్యాగారంగా మారడం ఖాయం.

## నల్గొండ జిల్లాలో అర్ధరాత్రి తాగుబోతుల వీరంగం

**మన దునియా,నల్గొండ జిల్లా: ఫిబ్రవరి 25**



నిడుమనూరు గ్రామంలో మద్యం మత్తులో ఒక యువకుడిని ఇంట్లో నుండి లాక్కొచ్చి, విచక్షణారహితంగా దాడి చేసిన రౌడీ గ్యాంగ్ కాళ్లతో తన్నుతూ, పిడి గుద్దులు గుద్దుతూ పైశాచిక ఆనందం పొందుతూ వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేసిన దుండగులు తమ జోలికి వస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందని వార్నింగ్ బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## నాగర్ కర్నూల్ పోలీస్ యంత్రాంగానికి సిగ్గుందా అసలు?

**మన దునియా,నాగర్ కర్నూల్: ఫిబ్రవరి 25**



పోలీసులకు జీతాలు ఇచ్చేది రాష్ట్ర ప్రజలు.. రేవంత్ రెడ్డి కాదు, ఆయన తొత్తులు కాదు కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో దాడి జరిగిన తర్వాత వారు ఫిర్యాదు చేస్తే అది సరిగ్గా లేదని పోలీసులు కంప్లైంట్ తీసుకోలేదు కంప్లైంట్ తీసుకోకుండా అధికార పార్టీ నాయకులకు ఫోన్ చేసి వాళ్ళు కంప్లైంట్ చేశారు, మీరు కౌంటర్ కంప్లైంట్ చేయండని చెప్పారు పోలీసులు వేసుకున్న యూనిఫాంకి గౌరవం ఇవ్వకుండా, చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చేయకుండా అధికార పార్టీ నేతలను కాపాడడానికి ప్రయత్నిస్తున్నారు బిడ్డకు పాలు ఇవ్వాల్సిన తల్లి ఖననం చేసి కన్నీళ్ళు పెట్టుకుంటూ న్యాయం కోసం రోడ్డు మీద కూర్చుంది నాగర్ కర్నూల్ అధికార యంత్రాంగం ఈరోజు ఆ బిడ్డతో పాటు రాజ్యాంగాన్ని కూడా ఖననం చేసింది - కేటీఆర్....

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద అవినీతి.. ప్రభుత్వ అధికారి ఇంట్లో కుప్పలు తెప్పలుగా నగదు




**మన దునియా,ఒడిశా:ఫిబ్రవరి 25**

రూ. 30,000 లంచం తీసుకున్నాడనే ఆరోపణలతో ప్రభుత్వ అధికారి ఇంట్లో తనిఖీలు నిర్వహించగా కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయి.ఆ డబ్బులను చూసిన విజిలెన్స్ అధికారులకు కళ్లు చెదిరిపోయేలా ఏ బ్యాగ్ ఓపెన్ చేసిన నోట్ల కట్టలే కనిపించాయి. వాటిని లెక్కించడానికి నిన్నటి నుంచి అధికారులు శ్రమిస్తుండగా.. ఒడిశా విజిలెన్స్ విభాగం చరిత్రలోనే అత్యంత భారీ మొత్తంలో అవినీతి సొమ్ము పట్టుబడినట్లు అధికారులు ప్రకటించారు.వివరాల్లోకి వెళితే.. కటక్ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేబబ్రత మొహంతి రూ. 30,000 లంచం తీసుకున్నాడని ఆరోపణలు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన ఒడిశా విజిలెన్స్ అధికారులు అతని నివాసంలో తనిఖీలు చేపట్టారు. అయితే, అక్కడ లభించిన నోట్ల కట్టలను చూసి సాక్షాత్తు అధికారులే విస్తుపోయారు. దేబబ్రత ఇంట్లో ఇప్పటివరకు సుమారు రూ. 4 కోట్ల అక్రమ నగదును విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల సమయంలో దొరికిన నగదు ఇంకా లెక్కింపు దశలోనే ఉందని, ఆ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఒడిశా విజిలెన్స్ చరిత్ర లో ఒక ప్రభుత్వ అధికారి నుండి ఇంత భారీ స్థాయిలో నగదును స్వాధీనం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే మొదటిసారి అని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం దేబబ్రత మొహంతిని అదుపులోకి తీసుకున్న అధికారులు, ఆయనకు ఉన్న ఇతర ఆస్తులు మరియు అక్రమ సంపాదన మూలాలపై లోతైన దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ఈ రోజు వరంగల్ వీ+వీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొట్ల వెంకటయ్య గారికి పరామర్శించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు.

**(మన దునియా న్యూస్) పిబ్రవరి 25**



ములుగు జిల్లా, ఏటూరునగరం మండలం, రామన్నగూడెం గ్రామ వాస్తవ్యులు పొట్ల వెంకటయ్య గారు. అనారోగ్యంతో వరంగల్ mgm ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం, తెలుసుకున్న భూక్య జంపన్న గారు హాస్పిటల్ కి వెళ్లి వెంకటయ్య గారికి పరామర్శించారు. డాక్టర్ గారితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. అలాగే డాక్టర్ గారిని వెంకటయ్య గారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## లండన్ లో తెలుగు యవకుడి మృతి

**అగ్నిప్రమాదంలో మృతి చెందిన గొంతి అభిషేక్**

**ఎంబీఏ చదివేందుకు వెళ్లి, ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడ్డ అభిషేక్**

**అభిషేక్ మృతితో గ్రామంలో విషాదం**



ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి, ప్రయోజకుడవుతాడనుకున్న ఆ ఇంటి ఆశల దీపం ఆరిపోయింది. లండన్‌లో జరిగిన ఒక ఘోర అగ్నిప్రమాదంలో కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని కొండయ్యపేటకు చెందిన గొంతి అభిషేక్ (28) మృతి చెందాడు. ఈ వార్తతో ఆ గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.అభిషేక్ తండ్రి ఆస్కారరావు ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్ఓ (జనూ)గా విధులు నిర్వహిస్తున్నారు. తన కుమారుడిని ఉన్నత విద్యావంతుడిగా చూడాలన్న ఆకాంక్షతో మూడేళ్ల క్రితం ఆయన అభిషేక్‌ను ఎంబీఏ చదివేందుకు లండన్ పంపారు. చదువు పూర్తయిన తర్వాత అభిషేక్ అక్కడే ఒక సంస్థలో ఉద్యోగం సంపాదించి స్థిరపడ్డాడు. కేవలం ఆరు నెలల క్రితమే ఆయన స్వస్థలానికి వచ్చి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపి వెళ్లాడు. అంతలోనే ఈ ఘోరం జరగడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని దెబ్బ తీసింది.అగ్నిప్రమాదం వివరాల్లోకి వెళితే... అభిషేక్ నివసిస్తున్న రెండంతస్తుల భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో లోపలే చిక్కుకుపోయిన ఆయన, మంటల తీవ్రతకు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరోవైపు, అభిషేక్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# కోమలి ఆత్మహత్య.. నిజాలు బయటపెట్టిన రాయదుర్గం ఇన్‌స్పెక్టర్..

**మన దునియా,హైదరాబాద్, ఫిబ్రవరి 25**



తెలంగాణలో యువ యూట్యూబర్ కోమలి(21) ఆత్మహత్య సంచలనం రేపుతోంది. మణికొండలోని చిత్రపురికాలనీలో తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది కోమలి. యూట్యూబర్ సూసైడ్‌పై రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పందిస్తూ.. ఆత్మహత్యకు గల కారణాలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. తన ప్రేమను అఖిల్ నిరాకరించడం వల్లే కోమలి సూసైడ్ చేసుకుందని తెలిపారు. అఖిల్, కోమలి ఇద్దరూ విశాఖపట్నానికి చెందిన వారని.. అక్కడే వారికి పరిచయం ఏర్పడిందన్నారు.ఆ తర్వాత కోమలి చదువు నిమిత్తం, అఖిల్ జాబ్ కోసం హైదరాబాద్‌కు వచ్చినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అఖిల్‌ను ఇష్టపడిన కోమలి.. అదే విషయాన్ని అతడికి చెప్పిందన్నారు. అప్పటికే అఖిల్ వేరే అమ్మాయితో రిలేషన్‌లో ఉండడం వల్ల ఆమె ప్రేమను నిరాకరించినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు. దీంతో ఆరు నెలల క్రితం కోమలి ఓసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని.. ఆ సమయంలోనే అఖిల్‌ను ప్రేమిస్తున్న విషయం తల్లికి తెలిసిందన్నారు. కోమలిని పెళ్లి చేసుకోమని తల్లి అఖిల్‌ను అడగ్గా.. దానికి కూడా అతడు నిరాకరించాడని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఆత్మహత్యకు ముందు మాట్లాడదామని అఖిల్‌ను కోమలి పిలిచిందని.. అప్పుడు కూడా ప్రేమ ప్రస్తావన తీసుకురాగా మరోసారి అఖిల్ నిరాకరించినట్లు వెంకన్న చెప్పారు. తన ప్రేమను అఖిల్ అంగీకరించకపోవడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు. ఇదే విషయాన్ని కోమలి తన డైరీలో కూడా రాసుకుందని చెప్పారు. కోమలి ఆత్మహత్యలో అఖిల్ ప్రమేయం ఉందని తెలిస్తే అతనిపై తప్పకుండా కేసు నమోదు చేస్తామని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న స్పష్టం చేశారు.

# షాద్ నగర్ లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

**మన దునియా,షాద్ నగర్: ఫిబ్రవరి 25**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9:00 గంటలకు పరీక్షలు మెదలయ్యాయి. రెండో సంవత్సరం పరీక్షలు రేపటి నుంచి అంటే.. గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు అందరూ సకాలంలో నిబంధనలకు అనుగుణంగా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షలు రాసినందుకు సిద్ధమయ్యారు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు నిషేధాజ్ఞలు జారీ చేశారు.

**రాష్ట్ర వ్యాప్తంగా..**

33 జిల్లాల్లో విద్యార్థుల కోసం మొత్తం 1,495 పరీక్ష కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మెదటి, రెండో సంవత్సరం కలిపి మొత్తం 9,97,075 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఇంటర్ మెదటి సంవత్సరం పరీక్షకు 4,89,126 మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండో ఏడాది పరీక్షకు 5,07,949 మంది హాజరు కానున్నారు. ఈ




పరీక్షలు మార్చి 18వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇక పరీక్షకు 5 నిమిషాలు ఆలస్యమైన అనుమతిస్తామని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం విదితమే. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, గోడ గడియారాలను ఏర్పాటు చేశారు అధికారులు.

**పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనలు..**

హాల్ టికెట్: పరీక్షా కేంద్రానికి వెళ్లేటప్పుడు హాల్ టికెట్ కాపీని తీసుకెళ్లడం తప్పనిసరి. ఇది లేనిదే ప్రవేశం ఉండదు. ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా గ్యాడ్జెట్లను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించరు..

# అందరం ఒక్కటై చట్టం కోసం స్వరం ఎత్తాలి..

**షాద్ నగర్ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్**

**అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పై మీడియాతో "కంచి"**

**మన దునియా,షాద్ నగర్: ఫిబ్రవరి 25**

న్యాయవాది రక్షితుడైతే న్యాయం రక్షితమవుతుంది.. న్యాయం రక్షితమైతే ప్రజాస్వామ్యం రక్షితమవుతుందనీ షాద్ నగర్ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ స్పష్టం చేశారు.బుధవారం షాద్ నగర్ కోర్టు వద్ద అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పాదయాత్ర సందర్భంగా ఆయన మీడియాతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్ని కీలక విషయాలను ఆయన మీడియాతో పంచుకున్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఎందుకు అవసరం? మొదటిగా భయరహిత వాదన కోసం అని న్యాయవాది భయపడకుండా వాదించాలనీ, రెండవది కోర్టు అధికారిగా చట్టబద్ధ రక్షణ కోసమని ఆయన అభిప్రాయపడ్డారు. మూడవది ప్రజల న్యాయవ్యవస్థపై విశ్వాసం నిలుపుట కోసమని నాలుగవది బెదిరింపులు, ఒత్తిడులను నివారించడానికనీ అడ్వకేట్ ప్రొడక్షన్ యాక్ట్ తద్వార ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ చట్టంలో న్యాయవాదిపై దాడి జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు, కఠిన శిక్షలు, విధుల నిర్వహణలో రక్షణ, తప్పుడు కేసుల నుండి రక్షణ, పరిహారం మరియు ఫాస్ట్ ట్రాక్ విచారణ ఉండాలనీ, న్యాయవాదిని అడ్డుకోవడం అంటే న్యాయాన్ని అడ్డుకోవడమే అని చట్టం స్పష్టంగా చెప్పాలన్న ఆలోచనలను కంచి రాజగోపాల్ మీడియాకు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) వృత్తి స్వేచ్ఛను ఇస్తుందనీ ఆర్టికల్ 21 జీవన గౌరవ హక్కును ఇస్తుందన్నారు. ఈ హక్కులు న్యాయవాదులకు కూడా వర్తిస్తాయన్నారు. మేము ప్రత్యేక హక్కులు అడగడం లేదనీ చట్టానికి మించిన రక్షణ కోరడం లేదన్నారు. మేము కోరేది చట్టబద్ధ రక్షణ మాత్రమే అని పేర్కొన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ న్యాయవాదుల కోసమే కాదు ప్రజాస్వామ్య రక్షణ కోసం అవసరం అని అన్నారు.న్యాయం భయంతో నిలవదనీ భయంతో వాదించే బార్ ఉంటే స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉండదన్నారు. అందరం ఒక్కటై ఈ చట్టం కోసం స్వరం ఎత్తాలనీ పునరుద్ఘాటించారు.




న్యాయవాది రక్షితుడైతే న్యాయం రక్షితమవుతుందనీ న్యాయం రక్షితమైతే ప్రజాస్వామ్యం రక్షితమవుతుందనీ ఆయన బల్ల గుద్ది చెప్పారు..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# భారత్‌కు చావోరేవో!




**నేడు జింబాబ్వే పోరు**

చెన్నై: టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. సెమీఫైనల్ బెర్తు దక్కించుకోవాలంటే తప్పక గెలువాల్సిన స్థితిలో టీమ్‌ఇండియా కొట్టుమిట్టాడుతున్నది. ఇప్పటికే దక్షిణాఫ్రికా చేతిలో భారీ ఓటమితో సెమీస్ అవకాశాలను క్లిష్టం చేసుకున్న సూర్యకుమార్‌యాదవ్ సేన..గురువారం జింబాబ్వేతో కీలక పోరులో తలపడనుంది. మెగాటోర్నీలో ముందంజ వేయాలంటే మిగతా జట్ల గెలుపు, ఓటములపై ఆధారపడాల్సిన పరిస్థితి కొని తెచ్చుకున్న టీమ్‌ఇండియా ముందంజ వేయాలంటే శక్తికి పోరాడాల్సి ఉంది. పొట్టి ఫార్మాట్‌లో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ డిఫెండింగ్ చాంపియన్‌గా ప్రపంచకప్‌లో అడుగుపెట్టిన భారత్ అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోతున్నది.మెగాటోర్నీకి ముందు మన బ్యాటర్లు పరుగుల వరద పారిస్తూ భారీ స్కోర్లు నమోదు చేయగా, ప్రస్తుతం ఘోరంగా తడబడుతున్నారు. అలవాటైన సొంత ఇలాఖాలో పిచ్‌లపై పరుగులు సాధించడంలో ఆపసోపాలు పడుతున్నారు. ముఖ్యంగా టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతున్న ఓపెనర్ అభిషేక్‌శర్మ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఘోరంగా వమ్ము చేస్తున్నాడు. మూడు మ్యాచ్‌ల్లో సున్నా చుట్టిన ఈ యువ బ్యాటర్..సఫారీలపై పరుగుల ఖాతా తెరిచాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లలోనే స్పిన్నర్లకు వికెట్ సమర్పించుకుంటున్న అభిషేక్..జింబాబ్వేతో పోరులో ఎలా రాణిస్తాడనేది ఆసక్తికరంగా మారింది.ఇదిలా ఉంటే టోర్నీలో అంతోఇంతో రాణిస్తున్న ఇషాన్ కిషన్..అభిషేక్‌ను అనుసరిస్తూ దక్షిణాఫ్రికాతో పోరులో సున్నా చుట్టాడు. భారీ అంచనాలు పెట్టుకున్న ఆసియాకప్ హీరో తిలక్‌వర్మ బ్యాటు ఝులిపించలేకపోతున్నాడు. ముగ్గురు లెఫ్ట్‌హ్యాండర్లతో కూడిన టాప్-3 బ్యాటింగ్ ఆర్డర్ లోపాలను అంచనా వేసిన ప్రత్యర్థి జట్లు స్పిన్‌తో దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ శాంసన్ తీసుకుంటే లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌లో దాడికి దిగవచ్చని మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నది. సుందర్ స్థానంలో అక్షర్‌పటేల్ రాక ఖరారు కాగా, ఎక్స్‌ట్రా స్పిన్నర్ రూపంలో కుల్దీప్‌యాదవ్‌ను తీసుకునే అవకాశముంది. తిలక్, రింకూ ఇద్దరిలో ఒకరిని పక్కకుపెడుతూ శాంసన్ తుది జట్టులోకి తీసుకోనున్నారు. బౌలింగ్‌లో బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్ రాణిస్తున్నా..వరుణ్ నిలకడ ప్రదర్శించలేకపోతున్నాడు. మరోవైపు జింబాబ్వే మెగాటోర్నీలో మేటి జట్లకు షాక్ ఇస్తూ సూపర్-8లోకి అడుగుపెట్టింది. లీగ్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంకను ఓడించిన జింబాబ్వే..వెస్టిండీస్‌ను దీటుగా ఎదుర్కోలేకపోయింది. ఓవైపు భారీ హిట్టర్లకు తోడు పేస్, స్పిన్నర్లతో జింబాబ్వే సమతూకంగా కనిపిస్తున్నది. చెన్నైలో ఎవరిది పైచేయి అవుతుందనేది చూడాలి.

# జాతీయ కబడ్డీ టోర్నీకి వేళాయె





**నేటి నుంచి వడోదరాలో ప్రారంభం**

వడోదరా: అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఏకేఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో వడోదరా వేదికగా 72వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ మంగళవారం మొదలుకానుంది. ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరిగే టోర్నీలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 31 జట్లు బరిలో ఉన్నాయి. పీకేఎల్ గత సీజన్‌లో మెరుపులు మెరిపించిన ప్లేయర్లతో పాటు సీనియర్లు టోర్నీలో సత్తాచాటేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా టాప్-3 రైడర్లు ఆయాన్ లోచబ్, దేవాంక్ దలాల్, భరత్ హుడా, అశు మాలిక్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు గత పీకేఎల్ సీజన్‌లో 64 ట్యాకిల్ పాయింట్లతో అదరగొట్టిన దీపక్‌శంకర్(తమిళనాడు), ఆదిత్య షిండే(మహారాష్ట్ర), నితేశ్‌కుమార్(హర్యానా), అనిల్(హిమాచల్‌ప్రదేశ్), ఉదయ్ పార్తె(మధ్యప్రదేశ్) తమ రాష్ట్ర జట్ల తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.

## మహిళల ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల..

## జూన్ 14న భారత్, పాకిస్థాన్ మ్యాచ్..!




పురుషుల టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్న అభిమానులకు మరో తీపికబురు. మహిళల పొట్టి వరల్డ్‌కప్ షెడ్యూల్ కూడా వచ్చేసింది. మెగా టోర్నీకి మరో నాలుగు నెలలే ఉన్నందున అంతర్జాతీయ క్రికెట్ మండలి (×జజ) మంగళవారం షెడ్యూల్ ప్రకటించింది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉండగా.. తొలిసారి మెగా టోర్నీకి అర్హత సాధించిన నెదర్లాండ్స్ సైతం ఇదే గ్రూప్‌లో నిలిచింది. ఇంగ్లండ్ గడ్డపై జూన్ 12వ తేదన మహిళల వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. ఈ ఏడాది క్రికెట్ అభిమానులకు పండుగ సీజనే. మార్చి 8వ తేదీన పురుషుల టీ20 వరల్డ్‌కప్ ముగిసిన మూడు నెలలకే మహిళల పొట్టి ప్రపంచకప్ మొదలవ్వనుంది. జూన్ 12వ తేదీ నుంచి జూలై 5వ తేదీ వరకూ అభిమానులను అమ్మాయిల క్రికెట్ సమరం అలరించనుంది. మెగా ఈవెంట్‌కు సమయం సమీపిస్తున్నందున.. ఐసీసీ, ఇంగ్లండ్ బోర్డు మంగళవారం గ్రూప్‌లను ఖరారు చేశాయి. మెగా టోర్నీలో పాల్గొంటున్న 12 జట్లను ఏ, బీ గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఏలో భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి మేటి జట్లతో పాటు బంగ్లాదేశ్, నెదర్లాండ్స్‌కు చోటు దక్కింది. గ్రూప్ బీలో మాజీ ఛాంపియన్లు న్యూజిలాండ్, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో స్కాంట్లాడ్, ఐర్లాండ్ లీగ్ దశలో తలపడనున్నాయి.

గ్రూప్ ఏ భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్.

గ్రూప్ బీ వెస్టిండీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్. జూన్ 12న ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఆరంభ పోరులో ఆతిథ్య ఇంగ్లండ్‌ను శ్రీలంక ఢీకొట్టనుంది. అభిమానులు ఆతృతగా ఎదురుచూసే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జూన్ 14న జరుగనుంది. మొత్తంగా ఏడు వేదికల్లో 33 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఓల్డ్ ట్రఫోర్డ్, హెడింగ్లే, హ్యాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్, ఎడ్జ్‌బాస్టన్, ది ఓవల్‌లో లీగ్ దశ, సెమీస్ మ్యాచ్‌లు ఉంటాయి. టైటిల్ పోరును ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో ఆడిస్తారు.

# అభిమానుల ప్రేమకు ప్రతీకగా కొత్త లోగో..

# గరుడ, కిరీటం, ఏనుగు బొమ్మలు ఎందుకంటే..?




ఐపీఎల్‌లో ప్రతిసారి గట్టి పోటీనిచ్చే లక్నో సూపర్ జెయింట్స్ (Lucknow Super Giants) వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకున్న లక్నో.. ఇకపై కొత్త లోగోతో మైదానంలోకి దిగనుంది. లావెండర్ రంగులో లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మతో రూపొందించిన లోగో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇంతకూ ఈ లోగోలోని బొమ్మల వెనకున్న మతలబు ఏంటో తెలుసా..?లక్నో ఫ్రాంచైజీ కొత్త లోగో ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశాన్ని చాటుతుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## అవసరమైతే దోశల బండి పెట్టుకుంటా: నటుడు మహేశ్ విట్టా!

మహేశ్ విట్టా .. చిన్న చిన్న పాత్రలు చేస్తూ ముందుకు వెళుతున్నాడు. కొన్ని సినిమాలలో కాస్త గుర్తింపు ఉన్న పాత్రలు కూడా పడ్డాయి. 'ఐ డ్రీమ్'వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించాడు." ఇలాంటి పాత్రలైతేనే చేస్తాను .. ఇంత ఇస్తేనే చేస్తాను అని మొదట డిమాండ్ చేసేవాడిని. అప్పుడు కరెక్టుగానే ఇచ్చారు. ఆ తరువాత ఎంత ఇచ్చినా చేస్తానని చెప్పాను .. అప్పుడు మాత్రం ఎగొట్టారు" అని చెప్పాడు. "జీవితంలో ఒక ఫ్యామిలీ నుంచి ఎవరో ఒకరు రిస్క్ తీసుకోవాలసిందే. అప్పుడే ఆ ఫ్యామిలీ బాగుంటుంది. మా తాత .. మా ఫాదర్ రిస్క్ తీసుకోకపోవడం వల్లనే నేను కష్టాలు పడవలసి వస్తోంది. ఇండస్ట్రీలో నన్ను నేను నిరూపించుకోవడానికి నేను ఏదో ఒకటి చేయాలి. ఒకవేళ వర్కౌట్ కాకపోతే ఎలా అనే టెన్షన్ కూడా నాకేమీ లేదు. దోశల బండి పెట్టుకుని బ్రతుకుతాను. ఎందుకంటే దోశల బండి పెట్టుకుని ఇళ్లు కట్టినవాళ్లు నాకు తెలుసు" అని అన్నాడు. "అవకాశాలు వస్తే సంతోషపడతా .. చేజారిపోయినా లైట్ తీసుకుంటా. కెరియర్ .. అవకాశాలు సంగతి అలా ఉంచితే, నేను నా ఫ్యామిలీకి .. ఫ్రెండ్స్ కి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తాను. ఎందుకంటే ఫ్యామిలీకి .. ఫ్రెండ్స్ కి దూరంగా ఉండేవాళ్లే సూసైడ్ చేసుకుంటూ ఉండటాన్ని నేను గమనించాను. అందువలన మన వెనుక ఫ్యామిలీ ఉందనే ఒక బలమైన నమ్మకం మనకి ఎప్పుడూ ఉండాలి" అని తన మనసులోని మాట చెప్పాడు.



## అవకాశాలు ఉన్నప్పుడే మేల్కోవాలి.. లేకపోతే ఏమీ మిగలదు: తమన్నా

గ్లామర్ ప్రపంచంలో వెలుగులు ఉన్నప్పుడే భవిష్యత్తు గురించి ఆలోచించాలని టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్ర పరిశ్రమలో అవకాశాలు వరుస కడుతున్న సమయంలోనే ఇతర ఆదాయ మార్గాలను వెతుక్కోవాలని, లేనిపక్షంలో కెరీర్ చివరి దశలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. కేవలం 15 ఏళ్ల ప్రాయంలోనే వెండితెరకు పరిచయమై, గత 21 ఏళ్లుగా అగ్ర హీరోల సరసన నటిస్తూ తనదైన ముద్ర వేసిన తమన్నా, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన ఆర్థిక క్రమశిక్షణ వెనుక ఉన్న రహస్యాలను పంచుకున్నారు.తమ కెరీర్ ఆరంభం నుండి తండ్రి అందించిన మార్గనిర్దేశమే తనను ఈ స్థాయిలో నిలబెట్టిందని తమన్నా పేర్కొన్నారు. "నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకునేవారు. ఆయన నేర్పిన క్రమశిక్షణ వల్లే ఈరోజు నేను రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టగలిగాను. నటీనటులకు దూరదృష్టి చాలా అవసరం. చేతి నిండా పని ఉన్నప్పుడే సంపాదనను సరైన మార్గాల్లో మళ్లించాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు" అంటూ ఆమె కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. ప్రస్తుతం నటనతో పాటు సొంతంగా నగల వ్యాపారాన్ని కూడా నిర్వహిస్తున్న తమన్నా, తన తండ్రి నేర్పిన ఆర్థిక ప్రణాళికలే తన భవిష్యత్తుకు భరోసా అని స్పష్టం చేశారు.ఇక సినిమాల పరంగా చూస్తే, ఈ ఏడాది తమన్నా భారీ ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' చిత్రం మే 15న విడుదలకు సిద్ధంగా ఉంది. దీనితో పాటు అజయ్ దేవగణ్, సంజయ్ దత్ వంటి స్టార్ హీరోలు నటిస్తున్న 'రేంజర్' చిత్రంలో కూడా తమన్నా ఒక కీలక పాత్రలో మెరవనున్నట్లు సమాచారం.



## అందగత్తెను పట్టించుకోని అదృష్టం!

ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ - సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com